# నార్కోటిక్ డాగ్‌తో విస్తృత తనిఖీలు

ఇల్లందకుంట, ఆగస్టు 11 (ప్రజాజ్యోతి): మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు నార్కోటిక్ డాగ్‌తో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఇల్లందకుంట, బుజు నూర్, సీతంపేట గ్రామాల్లోని కిరాణా దుకాణాలు, హోటళ్లు, పాన్‌షాపుల్లో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ కాంత్రి కుమార్ మాట్లాడుతూ.. గంజాయి, ఇతర నిషేధిత మత్తు పదార్థాలను విక్రయించినా




ప్రజాజ్యోతి

కరీంనగర్

రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి

బుధవారం 12, ఆగస్టు 2026 www.prajajyothinews.com పేజీలు :10





# ప్రజా పాలనలో...

# అధికారుల కరువు..!

-ఇన్చార్జిలతోనే నెట్టుకొస్తున్న పెద్దపల్లి జిల్లా పరిపాలన

-15కు పైగా కీలక శాఖలకు పూర్తిస్థాయి అధికారులు కరువు

-ఒకరికి రెండు, ముగ్గురు శాఖల బాధ్యతలు

- కొరవడిన అజమాయిషీ..

నత్తనడకన ఫైళ్లు, పనులు

ప్రజలకు తప్పని నిరీక్షణ

పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 11, ప్రజా జ్యోతి: ప్రజా పాలన.. ప్రజల వద్దకే పాలన.. పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పెద్దపల్లి జిల్లాలో మాత్రం కీలక శాఖలకు పూర్తిస్థాయి అధికారులు లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. జిల్లా పరిపాలనలో అత్యంత కీలకమైన 15కు పైగా శాఖలు ప్రస్తుతం ఇన్చార్జి అధికారులతోనే నెట్టుకొస్తున్న పరిస్థితి నెలకొంది. ఒక అధికారి తన సొంత శాఖ బాధ్యతలతో పాటు మరో రెండు, మూడు శాఖలకు అదనపు బాధ్యతలు నిర్వహించాల్సి

# ఆర్థిక ఆరోపణలపై మంథని మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

-విధుల నిర్వహణలో నిర్లక్ష్యంపై శాఖాపరమైన చర్యలు

-పజాప్రతినిధులు, ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన-ఉద్యోగుల ఫిర్యాదులపై ప్రాథమిక విచారణ



పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 11 ప్రజా జ్యోతి; మంథని మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శ్రీ కె.ఎన్. జయ ప్రకాశ్‌పై వచ్చిన ఆర్థిక ఆరోపణల నేపథ్యంలో సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. ఆగస్టు 7న మంథని మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు శ్రీ కె.ఎన్. జయ ప్రకాశ్‌పై పలు ఆర్థిక ఆరోపణలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సమావేశంలో వచ్చిన

# కోరుట్ల పోలీస్ స్టేషన్‌పై ఎస్పీ ఆకస్మిక తనిఖీ



# యువతకు ఉపాధి కల్పించడంలో ప్రత్యేక దృష్టి



# మల్లారం రోడ్డును వెంటనే బాగు చేయాలి

## – వేములవాడ రూరల్ బీజేపీ మండలఅధ్యక్షుడు, బూరుగుపల్లి పరమేష్ డిమాండ్



**వేములవాడ,ఆగస్టు,11:ప్రజాజ్యోతి.** వేములవాడ–మల్లారం బి.ఎడ్ కాలేజ్ సమీపంలో ఉన్న బ్రిడ్జి రోడ్డు అధ్వాన్నంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వేములవాడ రూరల్ బీజేపీ మండల అధ్యక్షుడు, బూరుగుపల్లి.పరమేష్, మండిపడ్డారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారిన రోడ్డును తక్షణమే మరమ్మతులు చేపట్టి ప్రజల సమస్యల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. గత మున్సిపల్ ఎన్నికల సమయంలో అభివృద్ధి చేస్తామని వాగ్దానాలు చేసి మున్సిపల్ పీఠం కైవసం చేసుకుని ఆరు నెలల కాలం గడుస్తున్న రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయలేకపోయారని రూరల్ ప్రాంతం నుండి నియోజకవర్గ కేంద్రానికి వస్తున్న ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కేవలం మాటలకే పరిమితమయ్యారు. ఇకనైనా సమస్యలపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా బి.ఎడ్ కాలేజ్ రోడ్డు దుస్థితిపై అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తే వేములవాడ రూరల్ బీజేపీ శాఖ చూస్తూ ఊరుకోదని, ప్రజల పక్షాన నిలబడి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని ఆయన హెచ్చరించారు. రోడ్డు సమస్యలను వెంటనే పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధికార ప్రతినిధి సుంకరి.నరేందర్, ప్రధాన కార్యదర్శి తోట.శేఖర్ బూత్ అధ్యక్షులు, సాగర్ల.నరేష్, సారా. నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# బైక్ మెకానిక్ సోదరులకు అండగా ఉంటా

## – మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 11, ప్రజా జ్యోతి:** పెద్దపల్లి పట్టణంలోని బైక్ మెకానిక్ సోదరులకు ఎల్లవేళలా అండగా ఉంటానని మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య అన్నారు. వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని, ఎలాంటి ఆపద వచ్చినా అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు. పెద్దపల్లి పట్టణంలోని సిరి ఫంక్షన్ హాల్‌లో టూ వీలర్ మెకానిక్‌లకు మూడు రోజులపాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా మంగళవారం జరిగిన కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బైక్ మెకానిక్‌లు పట్టణ ప్రజలకు నిరంతరం సేవలందిస్తూ కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. వృత్తిపరంగా ఎదురయ్యే సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. మెకానిక్ సోదరులకు ఏ సమయంలో ఎలాంటి సమస్య ఎదురైనా తనను సంప్రదించవచ్చని భరోసా కల్పించారు.

**సంక్షేమ సంఘం భవనానికి కృషి**


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజ్జన్న సహకారంతో బైక్ మెకానిక్ సంక్షేమ సంఘానికి ప్రత్యేక భవనం ఏర్పాటుకు కృషి చేస్తానని మల్లయ్య తెలిపారు. మెకానిక్‌ల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానన్నారు. గత 25 సంవత్సరాలుగా బైక్ మెకానిక్ సంఘం గౌరవ అధ్యక్షుడిగా తనపై నమ్మకం ఉంచి, అభిమానంతో ఆదరిస్తున్న మెకానిక్ సోదరులందరికీ ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి భవిష్యత్తులోనూ తన సహకారం కొనసాగుతుందని స్పష్టం చేశారు. శాలువాతో సన్మానంఈ సందర్భంగా మూడు రోజులపాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో నిర్వాహకులు, మెకానిక్ సోదరులు మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్యను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బైక్ మెకానిక్ సంక్షేమ సంఘం ప్రతినిధులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మన్నెంపల్లి లో మాల సంఘం ఏకగ్రీవ ఎన్నిక



**తిమ్మాపూర్, ఆగస్టు 11 ( ప్రజాజ్యోతి ):–** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలొ మాల మహానాడు సంఘం నూతన గ్రామశాఖ ఎన్నికను మంగళవారం ఏకాగ్రవం గా జరిగినది. నూతన అధ్యక్షులుగా బూడిద కొమురయ్యా, ఉపాధ్యక్షులు అసోధ భూమయ్య, ప్రధాన కార్యదర్శి అసోధ బాలయ్య కోశాధికారి తుమ్మల రమేష్ ఆర్గనైజర్ బూడిద వెంకటి గౌరవ అధ్యక్షులు అసోధ అంజయ్య బూడిద రమేష్ కార్యవర్గ సభ్యులు మేడి హరీష్ బూడిద సంపత్ మాల సంగ సభ్యులు బూడిద శ్రీనివాస్ వేముల దేవేందర్ బూడిద రాజయ్య బూడిద పోచయ్య అసోధ చంద్రయ్య అసోధ కనుకయ్య అసోధ మహేష్ వేముల సంపత్ బూడిద అక్షయ్ బూడిద అశోక్ బూడిద రాజు అసోధ రాజమల్లు బూడిద మోహన్ నూతన గ్రామ శాఖ ఎన్నికలో తదితరులు పాల్గొన్నారు

# పెరుమాండ్ల మల్లయ్య నేత్రాలు సజీవం



**చొప్పదండి, ఆగస్టు 11 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం కొలిమికుంట గ్రామం కు చెందిన పెరుమాండ్ల మలయ్య(59) గుండెపోటుతో మరణించగా అమరగోని సతీష్, లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి కొల్లూరి జితేందర్ నేత్రదానం పై అవగాహన కల్పించి వారి కుమారుడు పెరుమాండ్ల రవి అనుమతితో మల్లయ్య నేత్రాలను వాసన్ ఐ కేర్ ఆసుపత్రి టెక్నీషియన్ చందు ద్వారా సేకరించి హైదరాబాదులోని వాసన్ ఐ కేర్ ఐ బ్యాంక్ కు తరలించారు. ఈ సందర్భంగా చొప్పదండి లయన్స్ క్లబ్ మార్కెటింగ్ చైర్మన్, జిల్లా జాయింట్ క్యాబినెట్ కోశాధికారి కొల్లూరి జితేందర్ మాట్లాడుతూ మల్లయ్య నేత్రాలు ఇద్దరు అంధులకు చూపును ఇస్తాయని, భౌతికంగా మరణించినా నేత్రాలు సజీవంగా ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా పుట్టెడు దుఖంలోనూ ఉదారత చాటిన మృతుడి కుటుంబ సభ్యులను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలుపుతూ నేత్రదాత స్వర్గీయ పెరుమాండ్ల మల్లయ్య కు శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో అమరగోని సతీష్, సంపత్, హరీష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న భక్తులకు నమ్మకాన్ని కలిగించండి

## – తిమ్మాపూర్ మండల బీజేపీ మాజీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి



**తిమ్మాపూర్, ఆగస్టు 11 ( ప్రజాజ్యోతి )** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బీజేపీ మాజీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి మాట్లాడుతు వేములవాడ నియోజకవర్గం నుండి 2014 లో ఏ పార్టీ నుండి పోటీ చేశారో,ఎందుకు చేశారోనని నియోజకవర్గ ప్రజలతో పాటుగా రాష్ట్ర ప్రజలకు ప్రస్తుత ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేయాలని జగదీశ్వరాచారి డిమాండ్ చేసారు. బోనాల పండగకు అరకొర నిధులు కేటాయించడం పై కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ మాట్లాడితే మత రాజకీయాలు చేస్తున్నాడని విమర్శించడం ఆది అహంకారానికి నిదర్శమని పత్రికా ప్రకటన లో పేర్కొన్నారు. 2014 లో ఎమ్మెల్యే టికెట్ ఇవ్వకపోతే బీజేపీని ఆశ్రయించి పోటీ చేసినప్పుడు తెల్వలేదా బీజేపీ,గురించని ప్రశ్నించారు. కాంగ్రెస్ లో ఉన్నప్పుడు కూడా స్థానిక దేవాలయ అభివృద్ధి గురించి ఎన్నడైనా మాట్లాడినారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అంటే ముస్లిమ్స్,ముస్లిమ్స్ అంటే కాంగ్రెస్ అని మాట్లాడిన ముఖ్యమంత్రి మాటలు గుర్తుకు లేవా అంటూ ప్రశ్నించారు. అవకాశాల కోసం పార్టీలు మారిన మీకు బీజేపీ ని,బీజేపీ నాయకులను విమర్శించే నైతిక హక్కు లేదని అన్నారు. కేంద్ర నిధుల మంజూరు విషయంలో కేంద్ర నిధులు రాకపోతే గ్రామాల్లో అభివృద్ధి ఎక్కడిదని ప్రశ్నించారు. తెలంగాణ వ్యాప్తంగా హిందువులకు జరుగుతున్న అన్యాయాలపై ఆది శ్రీనివాస్ ఎప్పుడైనా ప్రశ్నించారా అని అడిగారు. బైంసాలో హిందువుల ఇళ్లను తగులబెట్టినప్పుడు స్పందించింది,వారికి అండగా నిలిచింది బండి సంజయ్ కాకపోతే మీరా అని ప్రశ్నించారు. హిందువుల కోసం పోరాడేవ్యక్తిని విమర్శించే ముందు మీ పార్టీ ఏ,ఏ మతాలకు కొమ్ము కాస్తుందో ప్రజలందరికీ తెలుసని అన్నారు. బండి పై విమర్శలు మాని దక్షిణ కాశీగా పేరు గాంచిన వేములవాడ రాజన్న ఆలయాన్ని వెంటనే పూర్తి చేసి అక్కడి ప్రజలకు, స్వామి వారి భక్తులకు, హైందవ జాతికి మీపైన నమ్మకాన్ని కలిగించికోండని సూచించారు.

# ప్రజా పాలనలో... అధికారుల కరువు..!

- –ఇన్చార్జిలతోనే నెట్టుకొస్తున్న పెద్దపల్లి జిల్లా పరిపాలన
- –15కు పైగా కీలక శాఖలకు పూర్తిస్థాయి అధికారులు కరువు
- –ఒకరికి రెండు, ముగ్గురు శాఖల బాధ్యతలు
- – కొరవడిన అజమాయిషీ..
- నత్తనడకన ఫైళ్లు, పనులు
- ప్రజలకు తప్పని నిరీక్షణ

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 11, ప్రజా జ్యోతి:**
ప్రజా పాలన.. ప్రజల వద్దకే పాలన.. పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పెద్దపల్లి జిల్లాలో మాత్రం కీలక శాఖలకు పూర్తిస్థాయి అధికారులు లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. జిల్లా పరిపాలనలో అత్యంత కీలకమైన 15కు పైగా శాఖలు ప్రస్తుతం ఇన్చార్జి అధికారులతోనే నెట్టుకొస్తున్న పరిస్థితి నెలకొంది. ఒక అధికారి తన సొంత శాఖ బాధ్యతలతో పాటు మరో రెండు, మూడు శాఖలకు అదనపు బాధ్యతలు నిర్వహించాల్సి రావడంతో ఆయా శాఖలపై పూర్తిస్థాయి అజమాయిషీ కొరవడుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి.




**ఒక్క అధికారిపై అనేక శాఖల భారం**
పెద్దపల్లి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా ఉన్న అరుణ శ్రీ ప్రస్తుతం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా కూడా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. దీంతో స్థానిక సంస్థలకు సంబంధించిన పరిపాలనా అంశాలతో పాటు కార్పొరేషన్ వ్యవహారాలను కూడా పర్యవేక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. డిప్యూటీ కలెక్టర్ హోదాలో జిల్లా ల్యాండ్ అక్విషన్ వ్యవహారాలను పర్యవేక్షిస్తున్న శ్రీరాములు ప్రస్తుతం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బాధ్యతలను కూడా నిర్వహిస్తున్నారు. రెండు కీలక బాధ్యతలు ఒకే అధికారిపై ఉండటంతో రెవెన్యూ పరిపాలనపై అదనపు భారం పడుతోంది.

**మైనింగ్ శాఖకూ ఇన్చార్జే దిక్కు**
జిల్లా మైనింగ్ ఏడీగా ఉన్న శ్రీనివాస్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో జగిత్యాల ఏడీ జై సింగ్ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు. పెద్దపల్లి జిల్లాలో మైనింగ్ కార్యకలాపాలు విస్తృతంగా ఉండటంతో ఈ శాఖకు పూర్తిస్థాయి అధికారి లేకపోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. జిల్లా సహకార శాఖ అధికారిగా ఉన్న శ్రీమాల జిల్లా పంచాయతీ అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఒకవైపు సహకార శాఖ వ్యవహారాలు, మరోవైపు పంచాయతీ రాజ్ శాఖ బాధ్యతలు నిర్వహించాల్సి రావడంతో రెండు శాఖల పనితీరుపై ఒత్తిడి నెలకొంది.

**రవాణా శాఖలోనూ ఖాళీ.. సీనియర్ ఎంవీఐకి అదనపు బాధ్యతలు**
జిల్లా రవాణా శాఖ అధికారి రంగారావు ఇటీవల బదిలీ అయినప్పటికీ ఆయన స్థానంలో ఇప్పటివరకు పూర్తిస్థాయి అధికారిని నియమించలేదు. దీంతో సీనియర్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రంజిత్ ఇన్చార్జి ఆర్టీఓగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. రవాణా శాఖలో తన సాధారణ విధులతో పాటు జిల్లా స్థాయి అధికార బాధ్యతలను కూడా నిర్వహించాల్సి రావడంతో శాఖ పరిపాలన ఎలా సాగుతోందన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

**సంక్షేమ శాఖకు కలెక్టర్ ఇన్చార్జి**
జిల్లా సంక్షేమ శాఖ అధికారి వేణుగోపాలరావు బదిలీ కావడంతో ఆయన స్థానంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే జిల్లా మొత్తం పరిపాలనను పర్యవేక్షించే కలెక్టర్‌కు మరో శాఖ అదనపు బాధ్యతగా ఉండటం పరిపాలనా పరంగా భారంగా మారుతోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**మూడేళ్లుగా ఖాళీగా ఆర్అండ్‌బీ ఈఈ పోస్టు**
జిల్లా ఆర్అండ్‌బీ శాఖలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోస్టు మూడేళ్లకు పైగా ఖాళీగా ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం డీఈగా పనిచేస్తున్న బావుసింగ్ ఈఈగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. జిల్లాలో రహదారులు, వంతెనలు, ప్రభుత్వ భవనాలు, నిర్మాణ పనులకు సంబంధించిన పర్యవేక్షణలో ఆర్అండ్‌బీ శాఖ కీలక పాత్ర పోషిస్తుంది. ఇంతకాలంగా పూర్తిస్థాయి ఈఈ లేకపోవడం శాఖ పనితీరుపై ప్రభావం చూపుతోందనే విమర్శలు ఉన్నాయి.

**పీఏఓ, అటవీ శాఖల్లోనూ ఇదే పరిస్థితి**
పీఏఓగా పనిచేసిన ప్రభాకర్ ఇటీవల బదిలీ కావడంతో ఆయన స్థానంలో కరీంనగర్ పీఏఓ యాదయ్య ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు. జిల్లా అటవీ శాఖ అధికారి శివయ్య బదిలీ కావడంతో ఆయన స్థానంలో భూపాలపల్లి డీఎఫ్ఓ కృష్ణ గౌడ్ అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పొరుగు జిల్లాకు చెందిన అధికారి అదనపు బాధ్యతలు నిర్వహించాల్సి రావడంతో క్షేత్రస్థాయి పర్యవేక్షణకు సంబంధించిన అంశాలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**వైద్య ఆరోగ్యశాఖకు సిరిసిల్ల అధికారికి బాధ్యతలు**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ పదవీ విరమణ చేయడంతో ఆయన స్థానంలో సిరిసిల్ల డీఎంహెచ్ఓ కార్యాలయంలో పీఓగా ఉన్న డాక్టర్ పవిత్రకు బాధ్యతలు అప్పగించారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల పర్యవేక్షణ, ప్రజారోగ్య కార్యక్రమాలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, వైద్య సిబ్బంది పర్యవేక్షణ వంటి అనేక కీలక బాధ్యతలు వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో ఉంటాయి. ఈ నేపథ్యంలో పూర్తిస్థాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి లేకపోవడం చర్చనీయాంశంగా మారింది.

**కార్మిక శాఖ నుంచి ట్రెజరీ వరకు.. ఇన్చార్జిల పాలనే**
జిల్లా కార్మిక శాఖ అధికారి హేమలత స్థానంలో రఫీ మహమ్మద్ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీగా ఉన్న అధికారి సుమారు రెండేళ్ల క్రితం పదవీ విరమణ చేసినప్పటి నుంచి ఈ పోస్టు పూర్తిస్థాయిలో భర్తీ కాకపోవడంతో ప్రస్తుతం డాక్టర్ శ్రవణ్ కుమార్ ఇన్చార్జిగా వ్యవహరిస్తున్నారు. జిల్లా ట్రెజరీ అధికారి ఇటీవల పదవీ విరమణ చేయడంతో ఆయన స్థానంలో ఏటీఓ రమేష్ ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

**డీపీఆర్ఓ పోస్టు కూడా ఇన్చార్జితోనే**
జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ (డీపీఆర్ఓ) పరిస్థితి మరింత భిన్నంగా ఉంది. గత నాలుగేళ్లుగా ఈ శాఖ పూర్తిస్థాయి అధికారికి నోచుకోకపోవడం గమనార్హం. ప్రస్తుతం ఫోటోగ్రాఫర్‌గా పనిచేస్తున్న జగన్ ఇన్చార్జి డీపీఆర్ఓగా కొనసాగుతున్నారు.

**ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం**
ప్రజా పాలనలో అధికార యంత్రాంగం కీలక పాత్ర పోషిస్తుంది. అలాంటి యంత్రాంగంలో కీలక పోస్టులు దీర్ఘకాలంగా ఖాళీగా ఉండటం, ఇన్చార్జి అధికారులతోనే శాఖలను నడిపించడం వల్ల పరిపాలనా సామర్థ్యం దెబ్బతినే అవకాశం ఉందని అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పేర్కొంటున్నారు.

ప్రజా పాలనకు పునాది బలమైన అధికార యంత్రాంగమే. ఆ పునాది బలోపేతం కాకపోతే ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారం ఆశించిన స్థాయిలో ఎలా జరుగుతుందన్నదే ఇప్పుడు పెద్దపల్లి జిల్లాలో ప్రధాన చర్చగా మారింది.



# నార్కోటిక్ డాగ్‌తో విస్తృత తనిఖీలు



**ఇల్లందకుంట, ఆగస్టు 11 (ప్రజాజ్యోతి):** మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా ఇల్లందకుంట పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు నార్కోటిక్ డాగ్‌తో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఇల్లందకుంట, బుజునూర్, సీతంపేట గ్రామాల్లోని కిరాణా దుకాణాలు, హోటళ్లు, పాన్‌షాపుల్లో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ కాంత్రి కుమార్ మాట్లాడుతూ.. గంజాయి, ఇతర నిషేధిత మత్తు పదార్థాలను విక్రయించినా, వినియోగించినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడటమే పోలీసుల ప్రధాన లక్ష్యమని, ఇందులో భాగంగా ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలు యువతతో పాటు సమాజాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని, వాటిని నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. మత్తు పదార్థాల విక్రయాలు, వినియోగం, సరఫరాకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు సూచించారు. సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్థిక ఆరోపణలపై మంథని మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
-విధుల నిర్వహణలో నిర్లక్ష్యంపై శాఖాపరమైన చర్యలు
-పజాప్రతినిధులు, ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన
-ఉద్యోగుల ఫిర్యాదులపై ప్రాథమిక విచారణ



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 11 ప్రజా జ్యోతి;** మంథని మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శ్రీ కె.ఎన్. జయ ప్రకాశ్‌పై వచ్చిన ఆర్థిక ఆరోపణల నేపథ్యంలో సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. ఆగస్టు 7న మంథని మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు శ్రీ కె.ఎన్. జయ ప్రకాశ్‌పై పలు ఆర్థిక ఆరోపణలు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సమావేశంలో వచ్చిన ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించి ప్రాథమికంగా విచారణ చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రాథమిక విచారణలో విధుల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం, విధుల పట్ల అంకితభావం లోపించడం, ప్రభుత్వ ఉద్యోగికి తగని ప్రవర్తన వంటి అంశాలు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ (ప్రవర్తనా) నిబంధనలు, 1964లోని రూల్ 3(1), 3(2) నిబంధనలను ఉల్లంఘించినట్లు ప్రాథమికంగా నిర్ధారించినట్లు పేర్కొన్నారు. శాఖాపరమైన విచారణలో భాగంగా తెలంగాణ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ (క్లాసిఫికేషన్, కంట్రోల్ అండ్ అప్పీల్) రూల్స్, 1991లోని రూల్ 20 ప్రకారం చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. విచారణ పూర్తయ్యే వరకు తెలంగాణ రాష్ట్రసివిల్ సర్వీసెస్ (జజూా) రూల్స్, 1991లోని రూల్ 8(1)ప్రకారం శ్రీ కె.ఎన్. జయ ప్రకాశ్‌ను తక్షణమే సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. సస్పెన్షన్ కాలంలో ముందస్తు అనుమతి లేకుండా ప్రధాన కార్యాలయాన్ని విడిచి వెళ్లరాదని ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. నిబంధనల ప్రకారం సస్పెన్షన్ కాలంలో జీవనాధార భత్యంతో పాటు డి.ఏ. మరియు ఇతర పరిహార భత్యాలు చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది నిబంధనలకు అనుగుణంగా విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా, అవకతవకలకు తావులేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.

# యువతకు ఉపాధి కల్పించడంలో ప్రత్యేక దృష్టి

.. ఏడాదిలో 2,872 మందికి ఉద్యోగాలు
: జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
...యువతకు నైపుణ్య శిక్షణతో పాటు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించడమే లక్ష్యం



**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 11 ప్రజా జ్యోతి;** పెద్దపల్లి జిల్లాలో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారిస్తోందని , గత ఒక సంవత్సరం కాలంలో వివిధ ప్రభుత్వ శాఖలు, శిక్షణా సంస్థలు, ప్రైవేట్ సంస్థల సమన్వయంతో జిల్లాలో మొత్తం 2,872 మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. యువతలోని నైపుణ్యాలను గుర్తించి, వారికి తగిన శిక్షణ అందించడంతో పాటు, ఉద్యోగ అవకాశాలకు అనుసంధానం చేసేలా జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతోందని తెలిపారు. జిల్లా ఉపాధి కార్యాలయం,౫ూఖ, +శీ ఖీశ్రీఎ, ఇండియన్ ఆర్మీ--అగ్నివీర్, టాటా లైఫ్ సైన్సెస్ (+తీుఅబశ్రీవం), ఐటీఐ కళాశాల తదితర సంస్థల ద్వారా పెద్ద సంఖ్యలో యువతకు ఉద్యోగ అవకాశాలు లభించాయని పేర్కొన్నారు. జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో 904 మందికి, ౫ూఖ ద్వారా 979 మందికి, +శీ ఖీశ్రీఎ ద్వారా 17 మందికి, ఇండియన్ ఆర్మీ--అగ్నివీర్ నియామకాల ద్వారా 23 మందికి, టాటా లైఫ్ సైన్సెస్ (+తీుఅబశ్రీవం) ద్వారా 25 మందికి, ఐటీఐ కళాశాల ద్వారా 924 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. వివిధ సంస్థల సమన్వయంతో మొత్తం 2,872 మంది యువత ఉద్యోగాలు పొందడం జిల్లాలో ఉపాధి కల్పనకు చేపడుతున్న చర్యలకు నిదర్శనమని అన్నారు. యువతకు కేవలం శిక్షణ అందించడం మాత్రమే కాకుండా, శిక్షణ అనంతరం వారికి ఉద్యోగాలు లభించేలా సంబంధిత సంస్థలతో సమన్వయం చేయాలని అధికారులను ఆదేశించినట్లు కలెక్టర్ తెలిపారు. ఉద్యోగ మేళాలు, క్యాంపస్ నియామకాలు, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, వివిధ నియామక ప్రక్రియల ద్వారా మరిన్ని అవకాశాలను యువతకు అందుబాటులోకి తీస ు కురావాలని సూచిం చా రు. యువత లోని ప్రతిభను గుర్తించి సరైన అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక క ార్యాచరణజిల్లాలోని యువత విద్యార్హతలు, నైపు ణ్యాలు, ఆసక్తులకు అనుగు ణంగా ఉద్యోగ అవకా శాలను పొందేలా అవ సరమైన మార్గద ర్శకత్వం అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రైవేట్ పరిశ్రమలు, సంస్థలు, శిక్షణా కేంద్రాలతో సమన్వయం పెంచి జిల్లాలోనే ఎక్కువ సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. యువత తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగుప రుచుకుంటూ అందుబాటులో ఉన్న ఉద్యోగ, శిక్షణ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ శాఖలు, విద్యా సంస్థలు, శిక్షణా సంస్థలు, పరిశ్రమలు సమన్వయంతో పనిచేస్తే మరింత పెద్ద సంఖ్యలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని తెలిపారు. జిల్లాలోని ప్రతి యువకుడు, యువతి తమ విద్యార్హతలకు, నైపుణ్యాలకు తగిన ఉద్యోగాన్ని పొందేలా జిల్లా యంత్రాంగం కట్టుబడి పనిచేస్తుందని స్పష్టం చేశారు. యువతకు నైపుణ్యాలు, శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలను అందించడమే జిల్లా యంత్రాంగం ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. గత ఒక సంవత్సరం కాలంలో 2,872 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన విధంగానే, భవిష్యత్తులో కూడా ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల సమన్వయంతో మరింత మంది యువతకు ఉపాధి కల్పించేలా చర్యలు చేపడతామని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో పెరిగిన విద్యార్థుల అడ్మిషన్లు

- తల్లిదండ్రుల నమ్మకానికి నిదర్శనం
-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
-.2025-26లో 31,140 మంది.. 2026-27లో ఇప్పటివరకు 32,639 మంది విద్యార్థుల నమోదు
- గతేడాదితో పోలిస్తే 1,499 మంది విద్యార్థుల అదనపు ప్రవేశాలు



**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 11 ప్రజా జ్యోతి;** పెద్దపల్లి జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అడ్మిషన్లు పెరగడం సంతోషకరమైన విషయమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో 31,140 మంది విద్యార్థులు నమోదు కాగా, 2026-27 విద్యా సంవత్సరంలో ఇప్పటివరకు 32,639 మంది విద్యార్థులు నమోదు అయినట్లు తెలిపారు. గత విద్యా సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఇప్పటివరకు 1,499 మంది విద్యార్థులు అదనంగా ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని, ఇది సుమారు 4.82 శాతం పెరుగుదల అని పేర్కొన్నారు. కేజీబీవీలు, మోడల్ స్కూల్స్, జడ్.పి.హెచ్.ఎస్., ఎంపీపీ పాఠశాలలు తదితర ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థుల సంఖ్య పెరగడం పట్ల జిల్లా కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించిన తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థలపై తల్లిదండ్రులు ఉంచుతున్న నమ్మకాన్ని నిలబెట్టుకునేలా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరచడంతో పాటు విద్యా ప్రమాణాలను మరింత పెంచేందుకు ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, విద్యా సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించి, వారు అన్ని రంగాల్లో రాణించేలా అవసరమైన ప్రోత్సాహం అందించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల అడ్మిషన్లు పెరగడం ప్రజల్లో ప్రభుత్వ విద్యా వ్యవస్థపై విశ్వాసం పెరుగుతోందనడానికి నిదర్శనమని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రవేశాల పెరుగుదలలో పెద్దపల్లి జిల్లా రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలవడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య మరింత పెరిగేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారుప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో కృషి చేస్తున్న విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులు ఉంచిన నమ్మకాన్ని మరింత బలోపేతం చేసేలా విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు. విద్యార్థుల విద్యా ప్రమాణాల మెరుగుదలతో పాటు పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యతనిస్తూ, ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని సూచించారు.

# 17న పెద్దపల్లి నియోజకవర్గంలో మంత్రుల పర్యటన



**సుల్తానాబాద్, ఆగస్టు 11: (ప్రజా జ్యోతి)** పెద్దపల్లి నియోజకవర్గంలో ఈనెల 17న రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పర్యటించనున్నట్లు ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు తెలిపారు. పలు ఆర్‌అండ్‌బీ రోడ్లకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్న నేపథ్యంలో మంగళవారం సుల్తానాబాద్ పట్టణం, గర్రెపల్లిలో అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట ్లాడుతూ.. సుల్తానాబాద్, ఓదెల, కాల్వశ్రీరాంపూర్ మండలాల్లోని గ్రామాలను కలుపుతూ రూ.99 కోట్లతో గర్రెపల్లి నుంచి పెగడపల్లి వరకు తారు రోడ్డు నిర్మించనున్నట్లు తెలిపారు. గర్రెపల్లిలో ఈ పనులకు మంత్రులు శంకుస్థాపన చేస్తారన్నారు. అనంతరం రూ.42 కోట్లతో సుల్తానాబాద్ నుంచి పెద్దపూర్ వరకు నిర్మించనున్న రోడ్డుకు సుల్తానాబాద్‌లో శంకుస్థాపన చేసి, అక్కడే బహిరంగ సభ నిర్వహిం చనున్నట్లు చెప్పారు. కాల్వశ్రీరాంపూర్, జూలపల్లి మండలాల్లో రోడ్ల అభివృద్ధి, సెంట్రల్ లైటింగ్‌తోపాటు గంగారం--పందిళ్ల, కూనారం చౌరస్తా--ముత్తారం రహదారుల పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ఉంటాయని తెలిపారు. రహదారుల అభివృద్ధితో గ్రామీణ ప్రాంతాలకు మహర్దశ రానుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు, సింగిల్‌విండో చైర్మన్లు, సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు..



**సుల్తానాబాద్, ఆగస్టు 11:(ప్రజా జ్యోతి)** స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు టేబుల్ టెన్నిస్‌లో సత్తా చాటారు. ఇటీవల సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో నిర్వహించిన పెద్దపల్లి జిల్లా స్థాయి ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ పోటీల్లో ప్రతిభ కనబరిచి 9 మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ పోటీలకు ఎంపికయ్యారు. 11 సంవత్సరాల బాలుర విభాగంలో ఏ. అనంత్ బంగారు పతకం సాధించాడు. 13 సంవత్సరాల బాలబాలికల విభాగంలో టి. అభిజ్ఞశ్రీ బంగారు పతకం, వి. మనోభిరం రజత పతకం, రిదీష్‌నందన్ కాంస్య పతకం సాధించారు. 15 సంవత్సరాల బాలికల విభాగంలో ఈ. వర్షిత బంగారు పతకం, ఎస్. సాత్విక రజత పతకం సాధించారు. 17 సంవత్సరాల బాలికల విభాగంలో కే. మనస్విని బంగారు పతకం, హరిణి, కావ్య కాంస్య పతకాలు సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారు. విద్యార్థుల విజయంపై పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులను తీర్చిదిద్దిన టేబుల్ టెన్నిస్ కోచ్ సత్యనారాయణను అభినంది ంచారు. క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల పెంపొందు తాయని పేర్కొన్నారు. క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహించే ందుకు పాఠశాల తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సునీత, మేనేజర్ శివ, పీఈటీలు సతీష్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి దశలవారీ ఉద్యమం

- –ఆగస్టు 12, 13న నల్లబ్యాడ్జీలతో నిరసన.
- –19న జిల్లా కేంద్రంలో ధర్నా
- –పీఆర్సీ అమలు.. సీపీఎస్ రద్దు
- – పెండింగ్ డీఏలు ప్రకటించాలని యూఎస్‌పీసీ డిమాండ్



**పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు 11, ప్రజా జ్యోతి:** ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం యూఎస్‌పీసీ (ఖుస్రాజ) ఆధ్వర్యంలో దశలవారీగా పోరాట కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు యూఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ పెద్దపల్లి నాయకులు తెలిపారు. ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరుతూ ఉద్యమ కార్యాచరణకు పిలుపునిచ్చారు. పీఆర్సీని అమలు చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను ప్రకటించాలని ప్రధానంగా డిమాండ్ చేస్తూ ఉద్యమ కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. 12, 13 తేదీల్లో నల్లబ్యాడ్జీలతో నిరసనఉద్యమంలో భాగంగా ఆగస్టు 12, 13 తేదీల్లో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు అందరూ నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరుకావాలని యూఎస్‌పీసీ నాయకులు పిలుపునిచ్చారు. అనంతరం ఆయా మండల కేంద్రాల్లో తహసీల్దార్లకు తమ డిమాండ్లతో కూడిన మెమోరాండాలను సమర్పించాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, విద్యారంగానికి సంబంధించిన పెండింగ్ సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడమే ఉద్యమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. 19న జిల్లా కేంద్రంలో ధర్నాదశలవారీ ఉద్యమంలో భాగంగా ఆగస్టు 19న జిల్లా కేంద్రంలో యూఎస్‌పీసీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ ధర్నాకు జిల్లాలోని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని యూఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ కోరింది. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న ఉద్యమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఉపాధ్యాయుడు భాగస్వామి కావాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. యూఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ పెద్దపల్లి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమాలకు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జనరల్ సెక్రటరీ లక్ష్మణ్ తదితరులు పాల్గొంటారని తెలిపారు.

# వేంకటేశ్వర కాలనీలో రేషన్ షాపు ప్రారంభం



**తిమ్మాపూర్, ఆగస్టు 11 ( ప్రజాజ్యోతి )** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూరు 8వ డివిజన్ పరిధిలోని వేంకటేశ్వర కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన రేషన్ దుకాణాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిత్యావసర సరుకులు సులభంగా అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోం దన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు రేషన్ ద్వారా అందించే బియ్యం తదితర నిత్యావసర సరుకులు సకాలంలో అందేలా రేషన్ దుకాణాల నిర్వహణ ఉండాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రేషన్ దుకాణం నిర్వాహకులు పారదర్శక ంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే సూచించారు. అర్హులైన ప్రతి కుటుం బానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. నూతన రేషన్ దుకాణం ఏర్పాటుతో మహాత్మానగర్, పరిసర ప్రాంతాల ప్రజలకు మరింత సౌకర్యం కలుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, ప్యాక్స్ చైర్మన్లు గోపు మల్లారెడ్డి, మోరపల్లి రమణారెడ్డి, మహాత్మనగర్ గ్రామ ఉపసర్పంచ్ కేతిరెడ్డి ఎల్లారెడ్డి, రేషన్ డీలర్ అయితం లావణ్య, పార్టీ నాయకులు మాజీ ఎంపిపి కుంట రాజేందర్ రెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, అయితం మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# 200 మీటర్ల త్రివర్ణ పతాకంతో ఘనంగా తిరంగా ర్యాలీ

**సుల్తానాబాద్, ఆగస్టు 11:( ప్రజా జ్యోతి)** హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా సుల్తానాబాద్ పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో 200 మీటర్ల భారీ త్రివర్ణ పతాకంతో తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో, హర్‌ఘర్ తిరంగా కన్వీనర్ ఉషణ అన్వేష్ నేతృత్వంలో నిర్వహించిన ర్యాలీలో సుమారు 2 వేల మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. భారీ జాతీయ జెండాను చేతబట్టి పట్టణ ప్రధాన వీధుల గుండా సాగిన ర్యాలీ దేశభక్తి నినాదాలతో మార్మోగింది. కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, రాష్ట్ర నాయకుడు గొట్టిముక్కుల సురేష్‌రెడ్డి, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు మీసా అర్జున్‌రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కర్రె సంజీవరెడ్డి మాట్లాడుతూ జాతీయ జెండా దేశ సార్వభౌమత్వం, ఐక్యత, త్యాగాలకు ప్రతీక అని అన్నారు. యువతలో దేశభక్తి భావాన్ని పెంపొందించడమే హర్‌ఘర్ తిరంగా కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మండల అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి స్ఫూర్తిని చాటాలని పిలుపునిచ్చారు. పెద్ద



సంఖ్యలో విద్యార్థులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేయడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, కాసాగోని నిర్మల, కందునూరి కుమార్, ఎండీ రఫీక్, మిట్టపల్లి ప్రవీణ్‌కుమార్, కొల్లూరి సంతోష్‌కుమార్, కోట నాగేశ్వర్, కొమ్మిడి రాజేందర్‌రెడ్డి, మల్కా భాగ్యలక్ష్మి, బండారి లత, పుచ్చకాయల హనుమంతరెడ్డి, రాజన్న పటేల్, ఎల్లెంకి రాజన్న, గుడ్ల వెంకటేష్, వలస సాయి, ఎర్రం సంతోష్‌రెడ్డి, వీరగోని కిరణ్, వెంకటేష్ దాసరి, పొన్న శ్రీనివాస్, ఈర్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రెండు నెలలు గడిచినా విద్యార్థులకు యూనిఫామ్స్ అందలేదు

**– వెంటనే అందించాలని బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఎంఈఓకు వినతి**



**ముస్తాబాద్, ఆగస్టు 11: (ప్రజా జ్యోతి)** ముస్తాబాద్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు విద్యా సంవత్సరం ప్రారంభమై దాదాపు రెండు నెలలు పూర్తవుతున్నప్పటికీ ప్రభుత్వం అందించాల్సిన పాఠశాల యూనిఫామ్స్ ఇప్పటివరకు అందకపోవడంపై బీఆర్ఎస్వీ మండల శాఖ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను అత్యవసరంగా పరిగణించి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ వెంటనే యూనిఫామ్స్ అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం మండల విద్యాధికారి (ఎంఈఓ)కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ మండల నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ప్రభుత్వం అందించే యూనిఫామ్స్ విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడిచినా అందకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. గతంలో కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో విద్యా సంవత్సరం ప్రారంభంలోనే పాఠ్యపుస్తకాలతో పాటు యూనిఫామ్స్ కూడా విద్యార్థులకు అందించేవారని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పాఠశాలలు ప్రారంభమై దాదాపు రెండు నెలలు గడిచినా విద్యార్థులకు యూనిఫామ్స్ అందించడంలో ఎలాంటి పురోగతి కనిపించడం లేదని విమర్శించారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖకు పూర్తిస్థాయి మంత్రి లేకుంటే వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలని, ముఖ్యమంత్రి వద్దే విద్యాశాఖ బాధ్యతలు ఉంటే విద్యార్థుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఆలస్యం చేయకుండా యూనిఫామ్స్ అందించాలని, లేనిపక్షంలో విద్యార్థుల పక్షాన మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని బీఆర్ఎస్వీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు ఎండీ నవాజ్, మొర్రైపల్లి ఉప సర్పంచ్ పల్లె ఆనంద్, బీఆర్ఎస్వీ నాయకులు ముక్క గుణశేఖర్, కస్తూరి సాయి, బండ రమేష్, కొల్లూరి మహేష్, సృజిత్, దేవేందర్, మహేష్, ప్రభాస్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం:

**– బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మెంగని మనోహర్**



**ముస్తాబాద్, ఆగస్టు 11: (ప్రజా జ్యోతి)** కేటీఆర్‌పై కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మెంగని మనోహర్ హెచ్చరించారు. సిరిసిల్ల అంటేనే కేటీఆర్.. కేటీఆర్ అంటేనే సిరిసిల్ల అని పేర్కొన్నారు. కేటీఆర్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకొని అభివృద్ధిపై దృష్టి సారించాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. సిరిసిల్లను అభివృద్ధిలో రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కే దక్కుతుందని మెంగని మనోహర్ అన్నారు. సిరిసిల్ల నియోజకవర్గానికి మెడికల్ కళాశాల, అంతర్జాతీయ డ్రైవింగ్ స్కూల్, కొత్తచెరువు నిర్మాణం, బతుకమ్మ ఘాట్, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను తీసుకొచ్చారని తెలిపారు. సిరిసిల్ల జిల్లా ఏర్పాటుతో పాటు నియోజకవర్గంలోని గ్రామాల్లో వేల కోట్ల రూపాయలతో అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి, సిరిసిల్లను రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు పొందేలా తీర్చిదిద్దారని అన్నారు. అందుకే ప్రజలు కేటీఆర్‌ను భారీ మెజారిటీతో గెలిపించి, కాంగ్రెస్ పార్టీని తిరస్కరించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు పూర్తవుతున్నా సిరిసిల్ల జిల్లా, సిరిసిల్ల నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమిటో కాంగ్రెస్ నాయకులు ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. అభివృద్ధిపై బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని, కాంగ్రెస్ నాయకులకు దమ్ము, ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. కేటీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకొని, ప్రజా సమస్యలు మరియు అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలు తగిన సమాధానం చెబుతారని అన్నారు. ప్రజల్లో బీఆర్ఎస్‌పై ఆదరణ పెరుగుతోందని, కేసీఆర్ నాయకత్వాన్ని తిరిగి కోరుకుంటున్నారని మెంగని మనోహర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల యువజన అధ్యక్షులు శీలం స్వామి, మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు ఎండినావాజ్, పట్టణ యువజన అధ్యక్షులు యాదగిరి, బద్దిపడగ నందు, సుంచు కృష్ణ, మొఱ్ఱయిపల్లి ఉప సర్పంచ్ సుంచు మహేష్, ముక్క గుణశేఖర్, మేర నర్సింలు, సోషల్ మీడియా నాయకులు అనమేని అంజనేయులు, కట్ట దేవరాజ్, తుమ్మలపల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల శ్రమదానం

**ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వాసవిని వాసరవేణి పరుశరాములు...**

**ఎల్లారెడ్డిపేట ఆగస్టు 11 ప్రజా జ్యోతి** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు కాలేజీ పరిసర ప్రాంతాల్లో శ్రమదానం చేశారు శ్రమదానము సేవాభా జాతీయ సేవా భావాన్ని అలవర్చుకోవాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి వాసవిని పరశు రాములు అన్నారు కాలేజ్ ఆవరణలో చెత్తాచెదారాన్ని తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశాడని పరిసరాలను పరిశుభ్రతతో పాటు నాయకత్వ లక్షణాలు పౌర బాధ్యతలను తెలుసుకుంటారని అన్నారు కళాశాల అధ్యాపకులు మాదాసు చంద్రమౌళి, చెరుకు భూమక్క, బట్టు కవిత , విష్ణు ప్రసాద్, జ్యోతుల శ్రీనివాస్, వెళ్ళండి సౌమ్య, సిబ్బంది కనిమేని దేవేందర్ ,షాహినా సుల్తానా ,నిఖిల్ ,100 మంది ఎంఎస్-ఎస్ విద్యా వాలంటీర్లు విద్యార్థులు పాల్గొన్నారు.



# అర్హులైన వారందరికీ పింఛన్లు



**సుల్తానాబాద్, ఆగస్టు 11: (ప్రజా జ్యోతి )** అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని ఆరో వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ అన్నారు. మంగళవారం ఆరో వార్డులో పర్యటించిన ఆయన పలువురి నుంచి పింఛన్ల దరఖాస్తులను స్వీకరించారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా కాల్వ శ్రీరాంపూర్ మెయిన్‌రోడ్డు నుంచి దిగువ ప్రాంతాలకు నీరు వెళ్లేందుకు రెండు పైపులను ఏర్పాటు చేయించారు. ప్రజలు సమస్యను తెలియజేయగానే స్పందించి పైపులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వార్డు ప్రజలకు ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం అందేలా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఆరేపల్లి హేమనారాజు, ఆరేపల్లి కిరణ్, న్యాతరి శంకర్, మున్సిపల్ సిబ్బంది మహేష్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మల్లారం రోడ్డును వెంటనే బాగు చేయాలి

**– వేములవాడ రూరల్ బీజేపీ మండలఅధ్యక్షుడు,బూరుగుపల్లి పరమేష్**



**వేములవాడ, ఆగస్టు, 11: ప్రజాజ్యోతి.** వేములవాడ-మల్లారం బి.ఎడ్ కాలేజ్ సమీపంలో ఉన్న బ్రిడ్జి రోడ్డు అధ్వాన్నంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వేములవాడ రూరల్ బీజేపీ మండల అధ్యక్షుడు, బూరుగుపల్లి. పరమేష్. ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారిన రోడ్డును తక్షణమే మరమ్మతులు చేపట్టాలన్నారు. గత మున్సిపల్ ఎన్నికలు జరిగి ఆరు నెలల కాలం గడుస్తున్న రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయలేకపోయారని రూరల్ ప్రాంతం నుండి నియోజకవర్గ కేంద్రానికి వస్తున్న ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కేవలం మాటలకే పరిమితమయ్యారు. ఇకనైనా సమస్యలపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా బి.ఎడ్ కాలేజ్ కు పోయే రోడ్డు దుస్థితిపై, అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధికార ప్రతినిధి సుంకరి. నరేందర్, ప్రధాన కార్యదర్శి తోట. శేఖర్ బూత్ అధ్యక్షులు, సాగర్ల. నరేష్, సారా. నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజన్నపేటలో పాఠశాలలో బోనాల పండుగ



**ఎల్లారెడ్డిపేట ఆగస్టు 11 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాజన్నపేట ఎంపీ యుపిఎస్ పాఠశాలలో మంగళవారం రోజు విద్యార్థుల చేత బోనాల డప్పు చప్పుళ్ళ నృత్యాలు చే పోచమ్మ గుడికి ఆనందోత్సాహాల మధ్య బోనాల జాతర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాపిరెడ్డి ఉప సర్పంచ్ శంకర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ ను పాల్గొన్నారు

## ముస్తాబాద్ మాజీ ఎంపీపీ జనగామ శరత్ రావు జన్మదిన వేడుకలు



ముస్తాబాద్: ఆగస్టు 11 (ప్రజాజ్యోతి): ముస్తాబాద్ మాజీ ఎంపిపి జనగామ శరత్ రావు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం ముస్తాబాద్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద రాష్ట్ర నాయకులు మెంగని మనోహర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జనగామ శరత్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జనగామ శరత్ రావు ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఆయనకు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు శీలం స్వామి, సీనియర్ నాయకులు కంచం నర్సింలు, యూత్ పట్టణ పార్టీ అధ్యక్షుడు మిడిదొడ్డి యాదగిరి, విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు ఎండి. నవాజ్, మాజీ ఎంపీటీసీ కొండని బాలకిషన్, బద్దిపడిగ నందు, పల్లె సత్యం, వంగూరి దిలీప్, సుంచు కృష్ణ, నర్సింలు, శేఖర్, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ పట్టాదారుల పైన చర్యలు ఎప్పుడు.. కలెక్టర్ ఇచ్చిన హామీ నెరవేర్చాలి..

**– మంథని డివిజన్ దళిత సేన అధ్యక్షుడు ఊట్ల శ్రీను..**




ముత్తారం: ఆగస్టు,11 (ప్రజా జ్యోతి) అక్రమ పట్టాలు రద్దు చేయడం వరకే అధికారులు పరిమితమయ్యారని అక్రమంగా పట్టాలు చేసుకుని ప్రభుత్వ నుండి రాయితీలు పొందిన వారిపై చర్యలకు అధికారులు వెనకడుగు వేస్తున్నారని పేదవాడు తప్పు చేస్తే జైల్లో వేస్తారు ధనముున్నవాడు దోచుకుంటే మాత్రం ఇలాంటి చర్యలు తీసుకోవడం లేదని పేదవాడికి ఒక న్యాయం; ఉన్నోడికి ఇంకో న్యాయమా అని మంథని డివిజన్ దళిత సేన అధ్యక్షుడు ఊట్ల శ్రీను అన్నారు మంగళవారం రోజున పోతారం గ్రామంలో మంథని డివిజన్ దళిత సేన అధ్యక్షుడు ఊట్ల శ్రీను విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముత్తారం మండలం లోని పోతారంలో 59 సర్వే నెంబర్లు 113 సర్వే నెంబర్లలో అక్రమ పట్టాలు తొలగించి అక్రమార్కులపై కేసు నమోదు చేయాలని మండల స్థాయి జిల్లా స్థాయి అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేస్తూ అలుపెరగని పోరాటం చేయడంతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అక్రమ పట్టాలను తొలగించి కేసులు నమోదు చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు అక్రమ పట్టాలు చేయించుకొని ప్రభుత్వాలను ప్రభుత్వ అధికారులను తప్పుదోవ పట్టించి ఆ పట్టాల పైన బ్యాంకుల నుండి రుణాలు పొంది ప్రజాధనాన్ని అడ్డగోలుగా దోచుకొని దాచుకున్న వారిపై ఎందుకు క్రిమినల్ కేసులు పెట్టడం లేదని ప్రశ్నించారు స్వయంగా కలెక్టర్ శ్రీ హర్ష అక్రమ పట్టాలను రద్దుచేసి 40 రోజులు గడుస్తున్నా అక్రమార్కులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అన్నారు అక్రమ పట్టాలను తొలగించి నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపిన అధికారులు ఇప్పటికీ 40 రోజులు గడుస్తున్నా అక్రమ పట్టాదారులపై ఎలాంటి కేసులు నమోదు కాలేదని రుణాలు తీసుకున్న వారి దగ్గర నుండి ఎలాంటి రికవరీ చేయలేదని అక్రమ పట్టాలు రద్దుచేసే అంతవరకు పోరాటం ఆపేది లేదని ఊట్ల శ్రీను తెలిపారు..

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలి

**– జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**– ఎస్పీ మహేష్ బి గితె తో కలిసి ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్**



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఆగస్టు -11 (ప్రజాజ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఈ నెల 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ మహేష్ బి గితె తో కలిసి సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులతో మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, తప్పనిసరిగా హాజరయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జెండా ఆవిష్కరణకు సంబంధించిన ఏర్పాట్లు, వేదిక, గ్రౌండ్ తదితర ఏర్పాట్లను పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా స్టాల్స్, శకటాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజా ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలు, జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు అవగాహన కలిగే విధంగా స్టాళ్లలో ప్రదర్శించాలని సూచించారు. దేశభక్తిని ప్రతిబింబించేలా విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసేందుకు సంబంధించిన ప్రతిపాదనలను నిర్ణీత గడువులోగా సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథి ప్రసంగం కోసం జిల్లాలోని వివిధ శాఖలు చేపట్టిన ముఖ్యమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సంక్షిప్త నివేదికలను జిల్లా పౌర సంబంధాల అధికారికి అందజేయాలని ఆదేశించారు. జిల్లాకు చెందిన ప్రముఖులు, వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న వ్యక్తులు వేడుకలకు హాజరయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి ప్రభుత్వ శాఖ తమ కార్యాలయాల్లో కూడా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించడంతో పాటు జిల్లా స్థాయి వేడుకలకు అధికారులు, సిబ్బంది హాజరయ్యేలా చూడాలని తెలిపారు. వేడుకల సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేడుకలకు హాజరయ్యే ప్రజలు, అధికారులు, విద్యార్థులకు అవసరమైన మేర తాగునీటి వసతి ఏర్పాట్లు కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్ఓ జయశ్రీ, సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, సంబంధిత ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## వాల్బపూర్‌లో భూ తగాదా.. అన్నదమ్ముల మధ్య వివాదం

**– 20 సంవత్సరం లా క్రితం పంచుకున్న భూమికి అడ్డం తిరిగిన తమ్ముడు..**



వీణవంక, ఆగస్ట్ 11(ప్రజాజ్యోతి ) కరీంనగర్ జిల్లా వీణవంక మండలం వాల్బపూర్ గ్రామంలో అన్నదమ్ముల మధ్య భూ తగాదా వివాదానికి దారితీసింది. గ్రామానికి చెందిన ఈరవేనా శ్రీనివాస్, రవి, దేవేందర్ ముగ్గురు అన్నదమ్ములకు సంబంధించిన భూమిని సుమారు 20 సంవత్సరాల క్రితం పరస్పర అంగీకారంతో పంచుకున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. ఇట్టి భూమి మనిషికి మూడు ఎకరాలు పట్టా కూడా చేయించుకున్నామని అన్నారు. అయితే గత 20 సంవత్సరాల క్రితమే రెండుసార్లు ఈ భూమిని చిట్టీల పద్ధతి ప్రకారం పంచగా మా తమ్ముడు రవీందర్ కి యథావిధి పాలు రావడం జరిగింది అని పేర్కొన్నారు. మళ్లీ నా భూమికి అడ్డు తిరిగి మళ్లీ పంచాలి అని అంటే ఇందుకు నేను అంగీకరించకపోవడంతో వివాదం ఏర్పడిందని శ్రీనివాస్ ఆరోపించారు. ఈ క్రమంలో తన భూమికి సంబంధించిన ఫీజులు, స్టార్టర్లు తదితర సామగ్రిని ఎత్తుకెళ్లారని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనపై శ్రీనివాస్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో పెద్దమనుషుల సమక్షంలో ఇరు వర్గాలతో మాట్లాడినప్పటికీ సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదని ఆయన అన్నారు. తనను వరుసగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, భూమికి సంబంధించిన వివాదంలో తనకు న్యాయం చేయాలని శ్రీనివాస్ అధికారులను కోరారు. భూమికి సంబంధించిన పత్రాలను పరిశీలించి, వాస్తవ పరిస్థితులను నిర్ధారించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. తనకి కూతురు కుమారుడు ఉన్నారని వారికి వ్యవసాయమే ఆధారమని వ్యవసాయం లేని జీవనం లేదు అని, భూ వివాదంపై అధికారులు, పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి సమస్యకు పరిష్కారం చూపాలని శ్రీనివాస్ కోరుతున్నారు.





# రాష్ట్రంలో దళిత, గిరిజన జర్నలిస్టులంతా ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నాం

**– తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న**



**ముస్తాబాద్, ఆగస్టు 11 ( ప్రజా జ్యోతి):** రాజన్న సిరిసిల్ల: తెలంగాణ రాష్ట్రంలో ఆధిపత్య కులాలకు చెందిన జర్నలిస్టులు సురక్షిత పరిస్థితుల్లో ఉంటే, దళిత, గిరిజన జర్నలిస్టులంతా ప్రమాదకర పరిస్థితులను ఎదుర్కొంటున్నారని తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న ఆవేదన వ్యక్తం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులో గల కే-కన్వెన్షన్ ఏసీ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నిర్వహించిన తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా మహాసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆధిపత్య కులాలు అన్ని రంగాల్లో దళిత, గిరిజనులను మొదటి నుంచి అణచివేస్తున్నాయని, ఆ ప్రభావం జర్నలిజం రంగంలో పనిచేస్తున్న దళిత, గిరిజన జర్నలిస్టులపై కూడా కొనసాగుతోందని అన్నారు. జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధులుగా పనిచేస్తారని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి కృషి చేసే బాధ్యత జర్నలిస్టులపై ఉందన్నారు. అయితే, దళిత, గిరిజన జర్నలిస్టులు తమ సమాజ సమస్యలను పరిష్కరించే స్థాయిలో ఉండాల్సింది పోయి, చివరకు వారే సమస్యలను ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడటం ఆందోళనకరమన్నారు. రాష్ట్రం నుంచి జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయి వరకు ప్రజాప్రతినిధులు, నాయకులు చేస్తున్న మంచి పనులను ప్రజలకు తెలియజేయడంలో, తప్పులను ప్రశ్నించడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు. అధికారుల పనితీరును ప్రజల ముందుకు తీసుకురావడంలోనూ జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అలాంటి వృత్తిలో ఉన్న దళిత, గిరిజన జర్నలిస్టులను అణచివేసేందుకు కొందరు ఆధిపత్య కులాల నాయకులు, అధికారులు, ఆయా వర్గాలకు చెందిన జర్నలిస్టులు సందర్భానుసారంగా ఒకటవుతున్నారని ఆరోపించారు. దళిత, గిరిజన జర్నలిస్టులంతా అన్నదమ్ముల్లా ఐక్యంగా ఉండాలని, తమ మధ్య ఉన్న చిన్నచిన్న విభేదాలను పక్కన పెట్టి సంఘటితంగా ముందుకు సాగాలని కాదేపురం గంగన్న పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పనిచేస్తున్న ప్రతి దళిత, గిరిజన జర్నలిస్టుకు అక్రిడిటేషన్ సాధించడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రతి జిల్లాలోని అక్రిడిటేషన్ కమిటీలలో దళిత, గిరిజన జర్నలిస్టులకు ప్రాతినిధ్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళిత, గిరిజన జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, అణచివేతలను దృష్టిలో ఉంచుకుని వారికి ప్రత్యేక రక్షణ చట్టాన్ని అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జర్నలిస్టుల హక్కులు, భద్రత, సంక్షేమం కోసం సంఘం నిరంతరం పోరాడుతుందని తెలిపారు. అనంతరం సిరిసిల్లకు ప్రత్యేకమైన చేనేత కండువాలతో రాష్ట్ర అధ్యక్షులు కాదేపురం గంగన్న, వ్యవస్థాపక అధ్యక్షులు కట్కూరి మల్లేష్, రాష్ట్ర నాయకులు అరెల్లి మల్లేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు తెడ్డు సాయిలు, కామారెడ్డి జిల్లా సలహాదారు సాయిలు, జగిత్యాల జిల్లా అధ్యక్షులు క్యాదాసు స్వామి, నూతన రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు శంకరయ్యలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు కట్కూరి మల్లేష్, రాష్ట్ర నాయకులు అరెల్లి మల్లేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు బాబు, తెడ్డు సాయిలు, జగిత్యాల జిల్లా అధ్యక్షులు క్యాదాసు స్వామి తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల పట్టణంలో ఘనంగా తిరంగా ర్యాలీ

**–దేశభక్తి నినాదాలతో మార్మోగిన పట్టణం..**

**– భారీ జాతీయ పతాకంతో విద్యార్థుల ప్రదర్శన**

**– హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బీజేపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**

**కోరుట్ల, ఆగస్టు 11 ప్రజాజ్యోతి** భారత ప్రధాని నరేంద్ర మోదీ తలపెట్టిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా, ఇందూరు పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వై. అనూప్ రావుల ఆదేశానుసారం, బీజేపీ పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ అధ్యక్షతన భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. కోరుట్ల పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల విద్యార్థులతో భారీ జాతీయ పతాకాన్ని ప్రదర్శిస్తూ తిరంగా ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తి నినాదాలు చేస్తూ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు.

**– స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలి**

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాక్టర్ వై. అనూప్ రావు , ఐఎంఏ మహిళా విభాగం అధ్యక్షురాలు స్వీతి అనూప్ రావు లు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య దినోత్సవాన్ని దేశంలో ప్రతి ఒక్కరూ కుల, మత భేదాలు లేకుండా ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. ఇందులో భాగంగానే కోరుట్ల పట్టణంలో విద్యార్థులతో తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి దేశభక్తిని చాటుకోవాలని పిలుపునిచ్చారు.

**– మత సామరస్యానికి ప్రతీక స్వాతంత్ర్య దినోత్సవం**

బీజేపీ పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య దినోత్సవం మత సామరస్యంతో జరుపుకునే పండుగ అని



అన్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా ప్రతి ఒక్కరూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనాలని సూచించారు. తిరంగా ర్యాలీకి పాఠశాల విద్యార్థులను తీసుకువచ్చిన పాఠశాలల యాజమాన్యాలకు, విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఇందూరి తిరుమల వాసు, జిల్లా కార్యదర్శి సూదవేణి మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు తులసి కృష్ణ, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఎర్ర రాజేందర్, చెట్లపెల్లి సాగర్, గందె నవీన్, మాజీ కౌన్సిలర్లు పెండం గణేష్, ఓం ప్రకాష్, బాల్క ప్రేమ్ సాగర్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు మల్లేశ్ రెడ్డి, యువ మోర్చా అధ్యక్షుడు ధమ్మ సంతోష్, సీనియర్ నాయకులు పోతుగంటి నారాయణ రెడ్డి, శ్రీనివాస్, తాళ్లపెల్లి శ్రీనివాస్, నేమూరి విజయ్, ఉరుమండ్ల చరణ్, ఉరుమల్ల బ్రహ్మం, గుంటుక నాగరాజ్, ఇర్నాల్ స్వామి, నరవేని విజయ్,తదితరులు పాల్గొన్నారు.

## చేయూత పెన్షన్ కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**ఇల్లంతకుంట ఆగస్టు 11(ప్రజా జ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అన్ని గ్రామాల్లో గల అర్హత గల వ్యక్తులు చేయూత పెన్షన్ కొరకు సంబంధిత ధ్రువపత్రాలతో గ్రామ కార్యదర్శికి దరఖాస్తు ఫారాలను అందజేయాలని మండల అభివృద్ధి అధికారి శశికళ శుక్రవారం రోజు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు

# రామాజీపేటలో ఘనంగా అన్నప్రాసన కార్యక్రమం

**చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ..**

**పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఎదుగుదల**



**రాయికల్, ఆగస్టు 11 (ప్రజా జ్యోతి)** రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం టేక్ హోమ్ రేషన్ పంపిణీతో పాటు చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అవసరమైన పౌష్టికాహారాన్ని అందించడంలో భాగంగా పంపిణీ చేశారు. చిన్నారుల శారీరక, మానసిక ఎదుగుదలకు పోషకాహారం ఎంతో కీలకమని, బాల్యంలోనే సమతుల్య ఆహారపు అలవాట్లను పెంపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. తల్లులు పిల్లలకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందిస్తూ వారి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం చిన్నారులకు సంప్రదాయబద్ధంగా అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులకు తొలిసారిగా అన్నం తినిపించే ఈ కార్యక్రమాన్ని కుటుంబ సభ్యుల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు అవసరమైన పోషకాహారం, పరిశుభ్రత, ఆరోగ్య పరిరక్షణపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, పిల్లల ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా అంగన్‌వాడీ కేంద్రాల సిబ్బంది సూచనలు పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బెజ్జంకి మోహన్ ఉపసర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి అంగన్వాడి టీచర్స్ జుంబర్తి జమున నాగెల్లి రమాదేవి మండల నిషిత ఆశ వర్కర్లు నాగిరెడ్డి లత సూర మమత పడిగెల లావణ్య వీఓఏలు కవిత రజియా ఆయాలు, తల్లులు, చిన్నారుల తల్లిదండ్రులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# కోరుట్ల పోలీస్ స్టేషన్‌పై ఎస్పీ ఆకస్మిక తనిఖీ

- పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి
- ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలి
- మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలపై ప్రత్యేక నిఘా..

రోడ్డు భద్రతకు అధిక ప్రాధాన్యత



**కోరుట్ల, ఆగస్టు 11 ప్రజాజ్యోతి** కోరుట్ల పోలీస్ స్టేషన్‌ను జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పనితీరు, నేరాల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల పరిష్కారం, ప్రజలకు అందుతున్న పోలీస్ సేవలను నిరంతరం పర్యవేక్షించే క్రమంలో భాగంగా ఎస్పీ ఈ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసులు, దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల వివరాలను ఎస్పీ పరిశీలించారు. ప్రతి కేసులో నిబంధనల ప్రకారం సమర్థవంతంగా దర్యాప్తు చేపట్టి, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. స్టేషన్‌లోని కేసు డైరీలు, వివిధ రిజిస్టర్లు, ఇతర రికార్డులను పరిశీలించి పోలీస్ సిబ్బంది పనితీరుపై సమీక్ష నిర్వహించారు.

**- ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరించాలి**

పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడి పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఎస్పీ సూచించారు. ప్రజల సమస్యలను చట్టపరంగా పరిష్కరించేందుకు వేగంగా స్పందించి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విధుల్లో క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన వ్యవహారశైలి అత్యంత ముఖ్యమని సిబ్బందికి సూచించారు.

**- నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి**

స్టేషన్ పరిధిలో బీట్ వ్యవస్థ, రాత్రి గస్తీ, నేరాల నియంత్రణ చర్యలను ఎస్పీ సమీక్షించారు. రౌడీషీటర్లు, పాత నేరస్తులు, నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, నేరాలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**- డ్రగ్స్‌పై జీరో టాలరెన్స్**

మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై జీరో టాలరెన్స్ విధానాన్ని కఠినంగా అమలు చేయాలని ఎస్పీ స్పష్టం చేశారు. గంజాయి, డ్రగ్స్, నిషేధిత పదార్థాల అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగించాలని, యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా గ్రామాలు, విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

**- సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి**

రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని ఎస్పీ సూచించారు. ఓటీపీ, కేవైసీ, ఫేక్ ఇన్వెస్ట్‌మెంట్ యాప్‌లు, ఆన్‌లైన్ మోసాలు, డిజిటల్ అరెస్ట్ వంటి సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు గ్రామాలు, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

**- రోడ్డు భద్రతకు అధిక ప్రాధాన్యత**

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎస్పీ ఆదేశించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని సూచించారు. ప్రమాదకర డ్రైవింగ్, మైనర్లు వాహనాలు నడపడం, నిబంధనలకు విరుద్ధంగా మోడిఫైడ్ సైలెన్సర్ల వినియోగంపై చట్టపరమైన చర్యలు కొనసాగించాలని తెలిపారు. ప్రజల భద్రత, నేర నియంత్రణ, కేసుల వేగవంతమైన దర్యాప్తు, బాధితులకు సత్వర న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని ఎస్పీ అశోక్ కుమార్ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వ్యక్తికి రూ.5 వేల జరిమానా

**మెట్‌పల్లి, ఆగస్టు 11, ప్రజా జ్యోతి :** మెట్‌పల్లి పట్టణంలో సోమవారం సాయంత్రం పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డ వ్యక్తికి కోర్టు రూ.5 వేల జరిమానా విధించింది. మెట్‌పల్లి పట్టణానికి చెందిన రంగు హరీష్ మద్యం సేవించి వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుబడగా, అతనిపై కేసు నమోదు చేశారు. అనంతరం మంగళవారం మెట్‌పల్లి కోర్టులో హాజరుపరచగా సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ దయ్యా రాజారాం రూ.5 వేల జరిమానా విధించినట్లు మెట్‌పల్లి ఎస్సై పబ్బ కిరణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడిపి తమతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టవద్దని సూచించారు. ఎవరైనా మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై పబ్బ కిరణ్ కుమార్ హెచ్చరించారు.

## గురుకుల కళాశాల సమస్యలు పరిష్కరించాలి



**చొప్పదండి ,ఆగస్టు 11 (ప్రజా జ్యోతి):** చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కళాశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ సంభోజి సునీల్ మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, పాలకవర్గానికి మంగళవారం వినతిపత్రం సమర్పించారు. హాస్టల్ చుట్టూ మట్టి రోడ్డు పైకి వచ్చిన చెట్టుకొమ్మలు తొలగించాలని, మట్టి రోడ్ పై ఉన్న గుంతలు పూడ్చివేయాలని, హాస్టల్ కి వెళ్లే దారిలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ సభ్యులు బి. రాజేష్, పిట్ట భూమయ్య, జువాజీ దేవేందర్, చిలక సత్తయ్య, కౌన్సిలర్ కొత్త గంగారెడ్డి, వల్లూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులు, వృద్ధుల సంరక్షణలో ప్రత్యేక శ్రద్ధ



**సుల్తానాబాద్, ఆగస్టు 11: (ప్రజా జ్యోతి)** సంక్షేమ శాఖ పరిధిలోని సంస్థల్లో వసతి పొందుతున్న చిన్నారులు, వృద్ధుల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం సుల్తానాబాద్ మండలంలోని దివ్యాంగుల పాఠశాల, వృద్ధాశ్రమం, బాల సదనం, మండల విద్యా వనరుల కేంద్రంతో పాటు పెద్దపల్లిలోని రంగంపల్లి బాల రక్షక భవన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటశాలలు, వసతి గదులు, పరిసరాలను పరిశీలించి ఆహార నాణ్యత, పరిశుభ్రత, వసతులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిన్నారులు, వృద్ధులకు అందుతున్న సేవలు, భద్రతా చర్యలను పరిశీలించారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ తమకు కేటాయించిన విధులను బాధ్యతగా నిర్వహించాలని సూచించారు. సంస్థల్లో పరిశుభ్రత, నిర్వహణపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలన్నారు. బాల రక్షక భవన్‌లో చిన్నారుల సంరక్షణ, రక్షణకు సంబంధించిన అంశాలను సమీక్షించారు. సిబ్బంది తమ జాబ్‌చార్ట్ ప్రకారం విధులు నిర్వహించాలని స్పష్టం చేశారు. అనంతరం పోక్సో కేసుల వివరాలను తెలుసుకుని, బాధిత చిన్నారులకు సకాలంలో రక్షణ, కౌన్సెలింగ్, అవసరమైన సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాలలపై హింస, వేధింపులు, నిర్లక్ష్య ఘటనలను గుర్తించి అధికారుల దృష్టికి తీసుకువచ్చేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు.

# శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ,ఆగస్టు.11:ప్రజాజ్యోతి.** అమ్మవారి కృప ప్రజలందరిపై ఉండాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వేములవాడ పట్టణంలోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. వారి వెంట మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మధు, సీనియర్ నాయకురాలు పాత సత్యలక్ష్మి, మాజీ పట్టణ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

